విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 19, జూన్ 2023

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : రాష్ట్రంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు రాష్ట్రంలో 22 లక్షల మంది ఉన్నారని వీరి సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి సంక్షేమ బోర్డు నిధులను వారికి ఖర్చు చేయాలని కోరుతూ ఈనెల 20వ తేదీన విజయవాడలో చేపట్టే ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని ఏఐటియుసి కార్యదర్శి ఎం.రమేష్ బాబు పిలుపునిచ్చారు. ఆదివారం తంగేడంచ గ్రామంలో వారు కార్మికులతో మాట్లాడారు. భవననిర్మాణ కార్మికుల సంక్షేమానికి గతంలో వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి 11 రకాల సౌకర్యాలను లేబర్ ఆఫీసు ద్వారా అమలు చేసేవారని, కొద్దో గొప్పగా కార్మికులకు మేలు జరిగేదని నేడు అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు సంక్షేమనికి తూట్లు పొడుస్తూ నిర్లక్షం వహించటమే కాకుండ కార్మికుల భవిష్యత్, భద్రతకోసం దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూ ఈ ప్రభుత్వం లేబర్ కమీషనర్ ద్వారా సర్క్యులర్ నెంబర్ 1214 జారీ చేసి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా ఎటువంటి సౌకర్యాలు లేవంటూ ఆదేశాలు జారీ చేయడం కార్మికుల కడుపు కొట్టడమే అని వారు అన్నారు. అందువల్ల రాష్ట్ర ంలో 32 వేలకు పైగా కార్మికుల క్లెయిమ్లు పెండింగ్లో ఉన్నాయని, సంక్షేమ బోర్డులోని డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం తన అవసరాలకు దవ దఫాలుగా దాదాపు 1600 కోట్లు వాడుకున్నారని ,ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటు అనే విషయం అన్నారు.బిల్డర్ల వద్ద వసూళ్ళు చేసిన 1% సెస్ డబ్బు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని సుప్రీమ్ కోర్టు తీర్పు ఉన్నప్పటికి రాష్ట్రప్రభుత్వం కోర్టు తీర్పు ఉల్లంగించి పవర్ ఫైనాన్సు కార్పోరేషన్కు దారి మళ్ళించిందన్నారు. సంక్షేమ బోర్డులోని సొమ్మును మీరు ఎలా దారి మల్లిస్తారని వారు ప్రశ్నించార్. ఎన్నిమార్లు ఆందోళనలు చేసిన,అధికారులను కలిసి అడిగిన సరియైన సమాధానం లేదని, సమాధానం చెప్పాల్సింది పోయి అక్రమ అరెస్టులు అక్రమ కేసులతో కార్మికులను భయాందోళన గురి చేస్తున్నారన్నారు. తక్షణమే పై సమస్య లను పరిష్కరించి కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించిసంక్షేమానికి ఉపయోగించాలని కోరుతూ ఈనెల 20వ తేదీన విజయవాడలో జరగబోవు మహాధర్నా కార్యక్రమా న్ని జయప్రదం చేయాలని వారు కోరారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గ్రామ శాఖ నాయకులు దివాకర్, భాష, మౌలాలి ,సలీం తదితరులు పాల్గొన్నారు.

ఆటోపై విరిగిపడ్డ చెట్టు కొమ్మ...ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని నరసాపురం గ్రామం సమీపంలో ఆదివారం ప్రయాణికులతో వస్తున్న ఆటోపై బిసర మాను కొమ్మ హఠాత్తుగా విరిగి పడిన క్రమంలోముగ్గురికి గాయాలైనట్లు ప్రయాణికులు తెలిపారు. ఆదివారం రుద్రవరం గ్రామానికి చెందిన లింగమూర్తి తన ఆటోలో ఆళ్లగడ్డ నుండి రుద్రవరానికి ప్రయాణికులను ఎక్కించుకొని వస్తుండగా నరసాపురం మెట్ట నుండి రుద్రవరానికి వస్తున్న క్రమంలో నరసాపురం గ్రామం ఊరు చివరకు వచ్చిన వెంటనే బిసర మాను కొమ్మ విరిగి పడుతున్నట్లు గ్రహించిన డ్రైవర్ లింగమూర్తి చాకచక్యంగా ఆటోను తప్పించబోయాడు. ఈ క్రమంలో డ్రైవర్ లింగమూర్తి కి రక్త గాయాలు కాగా ఆటోలో ప్రయాణిస్తున్న నిండు గర్భిణి సుమ, రమణయ్య అనే వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి అన్నారు. గాయాల పాలైన వారిని మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రానికి తరలించగా మెరుగైన వైద్యం కోసం లింగమూర్తిని నిండు గర్భిణీ రాలైన సుమను ఆళ్లగడ్డ వైద్యశాలకు తరలించారు అన్నారు.

జె ఈ ఈ అడ్వాన్స్లో సత్తా చాటిన సంజీవ వర్ధన

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని శెట్టివీడు గ్రామానికి చెందిన రైల్వే శాఖలో లోకో పైలట్ గా విధులు నిర్వహిస్తున్న తలారి సంజీవ రాయుడు కుమారుడు తలారి సంజీవ వర్ధన్ జె ఈ ఈ అడ్వాన్స్ పరీక్షలో సత్తా చట్టారు. అల్ ఇండియా మొతం మీద 2179 ర్యాంకు పొంది రికార్డు సృష్టించాడు. కేటగిరీ ప్రకారం 40 ర్యాంకు సాధించి మరొక సంచలనం సృష్టించారు. ఇటీవల జరిగిన జె ఈ ఈ మెయిన్స్ లో కూడా మంచి ర్యాంకు సాధించాడు. ఇంతటి స్థాయికి నేను చేరుకోవడానికి మా తల్లిదండ్రుల, గురువుల సహాయ సహకారాలే కారణం అన్నారు. విద్యార్థి సంజీవ వర్ధన్ ను పలువురు అభినందించారు.

శిక్షణ తరగతుల్లో పాల్గొన్న సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - బనగానపల్లి : 18, 19 తేదీల్లో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లు నంద్యాల జిల్లా మహానంది లో ఆదివారం ప్రారంభమైవి. ఈ జిల్లా స్థాయి సమావేశమునకు బనగానపల్లె మండలం నుంచి సిపిఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, సహాయ కార్యదర్శి శివయ్య, నంద్యాల జిల్లా గిరిజన సమాఖ్య అధ్యక్షుడు కాలింగ రాముడు, సీనియర్ నాయకులు సంజీవులు, శివ నాగయ్య తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈ సమావేశంలో రాష్ట్ర జిల్లా సిపిఐ ముఖ్య నాయకులు హాజరై మారుతున్న రాజకీయ పరిణామాల గురించి ప్రస్తుతం బిజెపి, వైసిపి రాష్ట్ర వైపల్యాల, అలాగే పేదలు పీడిత వర్గా లు తరపున భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు చేయడంలో ముందు వరుసలో ఉండాలని సూచించినట్లు వారు తెలిపారు.

ఘనంగా వెంకటసుబ్బయ్య జయంతి వేడుకలు

విశాలాంధ్ర - బనగానపల్లి : స్వర్గీయ పెండేకంటి వెంకటసుబ్బయ్య 102వ జయంతి వేడుకలు వాసవి పాలిటెక్నిక్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెండేకంటి వెంకట సుబ్బయ్య సంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ జ్యోతి ప్రజ్వలన చేశారు. తదుపరి పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ జివి రమణారెడ్డి విగ్రహమునకు పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పెండేకంటి వెంకట సుబ్బయ్య సేవలను కొనియాడారు. వివిధ విద్యాసంస్థలు మరియు కే.వీ.కే వంటి సంస్థల స్థాపన ద్వారా విద్యా మరియు వ్యవసాయ రంగానికి గణనీయమైన కృషి చేసిన దూరదృష్టి గల నాయకులు పెండేకటి వెంకటసుబ్బయ్య అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ ధనలక్ష్మి, పెండేకండి పబ్లిక్ స్కూల్ ,పెండేకంటి ఐటిఐ,కృషి విజ్ఞాన కేంద్ర మరియు వాసవి పాలిటెక్నిక్ సిబ్బంది పాల్గొన్నారు.

అమర్నాథ్ హత్యకు పాల్పడిన వారిని శిక్షించాలి

విశాలాంధ్ర-డోన్ : అమర్నాథ్ హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని టిడిపి నేతలు స్పష్టం చేశారు. రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఆదేశాల మేరకు, డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి సూచనల మేరకు ఆదివారం అంబేద్కర్ విగ్రహం ఎదుట డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు దేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, మాజీ ఎంపిపి ఆర్.ఈ. రాఘవేంద్ర, డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్య శాల బెస్తా మల్లిఖార్జున మాట్లాడుతూ రాజోలు లో రెండు రోజుల క్రితం అమర్నాథ్ అనే బాలుడు తన అక్క ని వేధిస్తున్నాడని ప్రశ్నించడంతో వేంకటేశ్వర రెడ్డి అను అతను అమర్నాథ్ ను పెట్రోల్ పోసి సజీవంగా తగలబెట్టి హతమార్చడాన్ని బాధాకరమన్నారు.రేపల్లి నియోజకవర్గం, చెరుకుపల్లి మండలం, రాజోలు లో అమర్నాథ్ అనే బాలుడు పై పెట్రోల్ పోసి వేంకటేశ్వర రెడ్డి అనే అతను హత మార్చడం చూస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతుందని మండిపడ్డారు. తన సోదరిని వేధిస్తున్నాడని ప్రశ్నించడంతో పెట్రోల్ పోసి సజీవంగా తగలబెట్టడం దుర్మార్గమనీ, తక్షణమే అమర్నాథ్ దారుణ హత్యకు పాల్పడిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ వైసిపి పాలనలో ప్రతి రోజు ఏదోఒక చోట ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, దాడులు జరగడం పై చర్యలు తీసుకోవడం అధికార ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. తక్షణమే నిందితులను శిక్షించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని అన్నారు.నంద్యాల జిల్లా టిడిపి టిఎన్ టియుసి అజీజ్, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, నంద్యాల జిల్లా టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ రెడ్డి, డోన్ నియోజకవర్గ టిడిపి తెలుగు యువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్, డోన్ పట్టణ టిడిపి బిసి సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, క్లస్టర్ యూనిట్ ఇంచార్జులు, బిసి కమిటీ నాయకులు, తెలుగు యువత కమిటీ నాయకులతో పలు అనుబంధ కమిటి నాయకులు, డోన్ నియోజకవర్గ టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని మల్లెం సచివాలయ పరిధిలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించినట్లు ఇన్చార్జి ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ సోమవారం ఉదయం 9-30 గంటలకు ప్రారంభమయ్యే గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్థర్ పాల్గొంటారని వారు చెప్పారు. ఈ కార్యక్రమానికి అధికారులందరూ పాల్గొనాలని వారు తెలిపారు.

కామ్రేడ్ సంధ్యాపై పెట్టిన ఉపా కేసును ఎత్తివేయాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నాలుగు దశాబ్దాలుగా ఉద్యమించిన ప్రగతిశీల మహిళ సంఘం(పిఓడబ్ల్యు)జాతీయ కన్వీనర్ కామ్రేడ్ సంధ్యా పై బనాయించిన ఉపా కేసును ఎత్తివేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వై.నరసింహులు డిమాండ్ చేశారు.ఆదివారంనాడు నందికొట్కూరు పట్టణంలోని డా.బి.ఆర్ అంబెడ్కర్ విగ్రహం ఎదుట కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు కొట్లాడి సాధించుకున్న కోటి రతనాల తెలంగాణలో నేడు కేసీఆర్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలపై నిర్బంధాలను మోపడం దారుణమన్నారు.నాలుగు దశాబ్దాలుగా మహిళా హక్కుల కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కీలక పాత్ర పోషించిన కామ్రేడ్ సంధ్య పై ఉపా కేసును బనాయించడం దుర్మార్గపు చర్య అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల క్రితం మేధావులైన ప్రో" హరగోపాల్,ప్రో"కాశిం, పద్మజా షా ,విమలక్క, మోహన్ బైరాగివంటి 152 మంది పై తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు రాజద్రోహం కేసులు పెట్టి ప్రజాస్వామ్యన్ని అపహాస్యం చేస్తున్నారనారు .మొన్నటి వరకు వారితో పాటు ఉద్యమాలలో భాగస్వామ్యం పంచుకున్న కేసీఆర్ నేడు వారిని మావోయిస్టు సానుభూతి పరులని వారి పై అక్రమ కేసుల ద్వారా నిర్బంధించడం మూర?త్వం

అన్నారు. రానున్న ఆరు నెలలలో తెలంగాణ రాష్ట్రంలో సాధారణ ఎన్నికల్లో తమ బిఆర్ఎస్.పార్టీ అవినీతి, అక్రమాలను ఉద్యమకారులు బయటపెడతారని నేడు ఉద్యమకారులను శాశ్వతంగా జైళ్లకు పంపే ఆలోచనలు మానుకోవాలనారు. ఇప్పటికైనా కేసీఆర్ ప్రభుత్వం కామ్రేడ్ సంధ్యాతో పాటు మేధావులు పైన,ఉద్యమకారుల పైన బనాయిం చిన ఉపా కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాఉద్యమకారుల ఆగ్రహజ్వాలకు ఆహుతి కాక తప్పదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. ఐఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వదం, జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్,జిల్లా సహాయ కార్యదర్శి శంకర్,ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు,గౌడ్,నాయకులు ప్రసాద్,సుధాకర్, వీరయ్య,పి.డి.ఎస్.యు నాయకులు షాకీర్ ,తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరు వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆదేశానుసారం బాపట్లలో వైసీపీ నాయ కుడు చేతిలో ఘోరంగా హత్యకు గురైన 10వ తరగతి విద్యార్థి అమర్నాద్ గౌడ్ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలంటూ నిరసిస్తూ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బీసీ హాస్టల్ లో ధర్నా చెయ్యడం జరిగింది. పస్పిల్ మున్నా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్ సి, ఎస్ టీ, బీసీ, మైనారిటీల పై అనేక దాడులు జరిగిన ప్రభుత్వం పట్టించుకోక పోవడం సిగ్గు చేటన్నారు. రానున్న రోజుల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. వ్యవస్థ మొత్తం అవినీతిమయం అయ్యిందని అన్నారు. సిఎంకి చిత్తశుద్ధి ఉంటే అమర్నాథ్ గౌడ్ని ఘోరంగా హత్య చేసిన వెంకటేశ్వరరెడ్డిని కఠినంగా శిక్షించాలన్నారు. కళాశాలల్లో కూడా ర్యాగింగ్కి వ్యతిరేకంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చే యాలన్నారు.టీఎన్ఎస్ఎఫ్నియోజకవర్గఉపాధ్యక్షులుమునీర్, ఫారూఖ్, మూర్తుజావలి,సయ్యద్, పాన్ మహమ్మద్, దాదా రఫీక్, ఉస్మాన్,యూసుఫ్,పఠాన్,షఫీవుల్లా, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ వేతనాలు చెల్లించండి

విశాలాంధ్ర - నంద్యాల : పెండింగ్లో ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ వేతనాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎం యు) నంద్యాల జిల్లా అధ్యక్షులు సుబ్బ రాయుడు డిమాండ్ చేశారు. గోస్పాడు మండలంలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోస్పాడు మండలంలోని జిల్లెల్ల, యాలూరు, పసురుపాడు గ్రామాల్లో దాదాపు 8 వారాల పనులు చేసి కూడా వేతనాలు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. కేవలం 8 వారాల పని దినాల్లో భాగంగా నాలుగు వారాల వేతనాలు చెల్లించి రోజువారి కూలీ 60 నుండి 70 రూపాయలు మాత్రమే వేస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే గ్రామీణ ఉపాధి హామీ పనిలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపి రోజువారి కూలి 200 రూపాయలు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ కూలీలను కలుపుకొని గోస్పాడు ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గోస్పాడు మండల నాయకులు శ్రీనివాసులు, బుజ్జంగరావు, బాలకృష్ణ, హుస్సేనయ్య తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు రావు.. పనులు పూర్తి కావు

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రజా సంక్షేమానికి అనేక పనులు చేపట్టినట్లు ప్రభుత్వం చాటుకుంటోంది. వైసీపీ నాయకులు అదే పనిగా ఊదరగొడుతున్నారు. కానీ ప్రభుత్వం పనులు చేపట్టడమేగాని ఖిల్లులు చెల్లించడం లేదు. దీంతో పనులు ఆగిపోతున్నాయి. గ్రామ సచివాలయాలు, ఆర్బికే లు, ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణమే దీనికి ఉదాహరణ. గ్రామ పాలనకు, రైతుల అవసరాలకు సంబంధించిన ఈ కార్యాలయాల భవన నిర్మాణం ఎప్పటికైనా పూర్తవుతాయా? అనే సందేహం కలుగుతోంది. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణ పనుల బిల్లులను ప్రభుత్వం చెల్లించడం లేదు. ఈ విషయం గురించి అధికారుల వద్ద స్పష్టమైన సమాచారం లేదు. దీంతో కాంట్రాక్టర్లు పనులు చేయలేకపోతు న్నారు. 5 సచివాలయాలు, 3 ఆరోగ్య కేంద్రాలు, 15 ఆర్బీకేలు వివిధ దశల్లో ఉన్నాయి. చాగలమర్రి గ్రామంలో ఆర్బీకే కేంద్రాల భవన నిర్మాణం పిల్లర్ల వద్ద నిలి చిపోయింది. నేలంపాడు, మల్లేవేముల, చింత లచెరువు గ్రామాల్లో ఆరోగ్య కేంద్ర భవనాలు స్లాబ్ వరకు వేసి నిలిపి వేశారు. ఒక్కో భవనానికి రూ.17.50 లక్షలు కేటా యించారు. చేసిన పనులకు నిధులు సరిపోకపోవడంతో స్లాబ్ ఫ్లోరింగ్ వరకు పనులు జరిగాయి. ఒక్కో సచివాలయ నిర్మాణానికి ప్రభుత్వం రూ.40 లక్షలు కేటాయించడంతో పనులు చేపట్టారు. కాంట్రాక్టర్లు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు పెట్టుబడులు పెట్టి నిర్మాణాలను వివిధ దశలకు తెచ్చారు. బిల్లులు పూర్తిగా రాకపోవడంతో కాంట్రాక్టర్లు ఆవేదన చెందుతున్నారు. బిల్లులు వచ్చే వరకు పనులు ప్రారంభించలేమని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. నాలుగేళ్లు గడిచినా భవనాల నిర్మాణ పనులు పూర్తి కాలేదు. దీంతో సచివాలయ ఉద్యోగులు ఇబ్బందులు పడుతు న్నారు. దీనిపై పీఆర్ ఏఈ కొండారెడ్డిని వివరణ కోరగా భవన నిర్మాణాల బిల్లులు ఆలస్యం కావడంతో పనులు ముందుకు సాగడం లేదని అన్నారు. బిల్లులు మంజూరైతే పనులు వేగవంతం చేస్తామన్నారు.

జెమ్ కేర్ కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య సదస్సు

విశాలాంధ్ర - నంద్యాల : ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో నంద్యాల మధు మణి ఆసుపత్రి సమావేశ భవనంలో కర్నూలు జెమ్ కేర్ కామినేని ఆసుపత్రి సహకారంతో నంద్యాల ప్రాంత వైద్యులకు నిర్వహించిన నిరంతర వైద్య విద్య సదస్సులో గుండెపోటు గుర్తించడంలో ఆధునిక విధానాలు అన్న అంశంపై ప్రముఖ గుండె జబ్బుల నిపుణులు డాక్టర్ రాఘవేంద్ర చెరుకు, కీళ్ల సమస్యలపై నూతన ఆర్థోస్కోపి విధానాలు అన్న అంశంపై డాక్టర్ రవిబాబు వక్తలుగా పాల్గొని మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా వైద్యులకు వివరించారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జెమ్ కేర్ కామినేని ఆసుపత్రి సీఈవో డాక్టర్ చంద్రశేఖర్, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ అనిల్ కుమార్, ఐఎంఏ నంద్యాల ఉపాధ్యక్షులు, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస రావు, సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు, మహిళా విభాగం నాయకులు డాక్టర్ వసుధ, డాక్టర్ నర్మదా, అధిక సంఖ్యలో వైద్యులు, ఆసుపత్రి సమన్వయకర్తలు రమణ బాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర - బనగానపల్లి : పట్టణానికి చెందిన జర్నలిస్టు, సాయినాథ మెడికల్ స్టోర్ యాజమాన్యం, చంద్రశేఖర్ కొమ్మిరెడ్డి రమాదేవి, దంపతులు కుమారుడు,సి.మంజునాథరెడ్డి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని బీసీ కాలనీ, పంచంపేట, కొండపేట లోని హరిజనవాడ పాఠశాలల్లో,ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు పలకలు నోటు పుస్తకాలు పెన్సిళ్లు పెన్నులు ఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేయాలని ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. అనంతరం ప్రియ దర్శిని వృద్ధాశ్రమంలో వృద్ధులకు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తనకు ఉన్నంతటిలో ఆర్భాటాలకు పోకుండా ప్రతి సంవత్సరం కూడా ఏదో, ఒక సేవ కార్యక్రమం చేస్తున్నానని,అనాధలకు, పేద విద్యార్థు లకు,సేవ చేయాలనే ఉద్దేశంతో మా బిడ్డ పుట్టినరోజు సందర్భంగా సేవ కార్యక్రమం చేపట్టినట్టు వారు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

విశాలాంధ్ర - శిరువెళ్ళ : మండల పరిధిలోని జీనేపల్లె గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జీనేపల్లె గ్రామ కీర్తిశేషులు దగడ గుర్రెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు సర్పంచ్ దగడ రాజారెడ్డి దగడ మహేశ్వరిల సహకారంతో నంద్యాల రోటరీ క్లబ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉమెన్స్ వింగ్ రోటరి ఇన్నర్ వీల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ మెగా వైద్య శిబిరంలో డాక్టర్ రవి కృష్ణ, చంద్రశేఖర్, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, నర్మదా వసుధ, సహదేవుడు ,మాధవి,అనిల్ కుమార్, హరిత, సుమంత్ ,హరినాథ్ రెడ్డి, హేమంత్ ,సాయి ,హర్ష వైద్య బృందం వారు శిబిరంలో పాల్గొని చెవి, ముక్కు, గొంతు, చర్మ వ్యాధులు, గుండె, జబ్బులు, ఎముకలు, కీళ్ల నొప్పులు, నరాల నొప్పులు, స్త్రీల వ్యాధులకు వైద్య సేవలు అందించారు. పలు వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో సుమారు 500 మందికి పైగా రోగులకు కార్పొరేట్ వైద్య పరీక్షలు నిర్వహించి విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వైఎస్సార్ నాయకులు కైపా రఘునాథరెడ్డి, చీమల రమేష్, వైద్యాధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, చుట్టుపక్కలగ్రామాల ప్రజలు,పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్యసేవలు పొందారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

విశాలాంధ్ర - నంద్యాల : లయన్స్ క్లబ్ 2023 -24 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఆదివారం స్థానిక బాలాజీ కళ్యాణ మండపంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఎన్నికల కమిటీ సభ్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ రవికృష్ణ, ఎవిఆర్ ప్రసాద్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షులుగా పంచాయతీరాజ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న పి.వి సుధాకర్ రెడ్డి, కార్యదర్శిగా న్యాయవాది సోమేశుల నాగరాజు, కోశాధికారిగా మామిళ్ల నాగరాజు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా పోసిన సుబ్బారావు, ఉపేంద్రనాథ్ రెడ్డి,కూర ప్రసాద్, షావలిరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎలిశెట్టి రత్న, సుధాకర్ రావు, సీనియర్ సభ్యులను బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ గా, వివిధ కార్యక్రమాల కమిటీ చైర్మన్లుగా ఎన్నుకోవడం జరిగింది.నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎంపికైన సుధాకర్ రెడ్డి, సోమేశుల నాగరాజు, కోశాధికారి మామిళ్ళ నాగ రాజు మాట్లాడుతూ రానున్న సంవత్సర కాలంలో లయన్స్ క్లబ్ తరఫున సామాజిక సేవా కార్యక్రమాలు, దివ్యాంగు లకు, వృద్ధులకు సహాయ కార్యక్రమాలు, పర్యావరణ, విద్య , సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఆంజనేయులు, శ్రీకాంత్, రవిప్రకాష్, కశెట్టి చంద్రశేఖర్, వేణుమాధవ్, బైసాని రమేశ్, చంద్రమోహన్, కూరా ప్రసాద్, రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : రాజ రాజేశ్వరి ఐటిఐ లో 2023 - 2024లో సంవత్సరానికి అడ్మిషన్స్ జరుగుచున్నవని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలక్ట్రీషియన్, సివిల్, డీజిల్ మెకానిక్ (1ఇయర్) ట్రేడ్స్, అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. రాజ రాజేశ్వరి ఐటిఐ రిలయన్స్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఏమైనా సమాచారం కొరకు 8886997744, 8886997752 సంప్రదించాలన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - శిరివెళ్ల : రహదారి ప్రమాదంలో గాయపడి, వృత్తికి దూరమైన బాధిత బైక్ మెకానిక్ వలి కి నవ్యాంధ్ర బైక్ మెకానిక్ అసోసియేషన్ ఇంచార్జి జమాల్ భాష, ప్రెసిడెంట్ ఖాజ,వైస్ ప్రెసిడెంట్ మదన్ పామిడి షా వలి, ఇతర కమిటీ సభ్యులు ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గోవిందపల్లె గ్రామంలో గల బస్టాప్ వద్ద ఉన్నటువంటి సెడ్డులో మెకానిక్ గా ఉన్న వలి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వృత్తికి దూరమై ఆపదలో ఉన్న సహచర మెకానిక్ కు వైద్య ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయల నగదు,5 వేల రూపాయల నిత్యావసర సరుకులు అందజేసి ఆపదలో ఉన్న బైక్ మెకానిక్ వలికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర బైక్ మెకానిక్ అసోసియేషన్ కమిటీ నాయకులు వలి,శంకర్,భబ్లు, మద్దిలేటి, తలహా, ఇలియాస్,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్సీ గంగుల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆయన ముందుగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అహోబిలంలో కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, గంగుల అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. అలాగే ఆళ్లగడ్డలోని వైకాపా కార్యాలయంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గంగుల అభిమానులు, కౌన్సిలర్ల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్ గోట్లూరు సుధాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్, సిరివెళ్ల నాయకులు అబ్దుల్ సలాం, కాంట్రాక్టర్ నజీర్, రియల్ ఎస్టేట్ నజీర్ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైకాపా నాయకులు,కార్యకర్తలుఅధికారులు ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా గంగమ్మ జాతర

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని మూదురాళ్ళపల్లె గ్రామంలో గంగమ్మ జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి,మాజీ మంత్రి భూమా అఖిలప్రియ,నియోజకవర్గ వైసిపి నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరులు వేడుకల్లో పాల్గొని గంగమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,ఎంపిపి వీరభద్రుడు, వైసిపి నాయకులు సుదర్శన్ రెడ్డి,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్రెడ్డి,రమణ,మోహన్,టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, నాయకులు రామనరసింహారెడ్డి,మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,పులి చిన్న ఓబులరెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి,ఆదినారాయణ, నారాయణరెడ్డి,శేఖర్రెడ్డి,ఇండ్ల రమణారెడ్డి, పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 19, జూన్ 2023

విద్య వైజ్ఞానిక రాజకీయ సాంస్కృతిక సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర- కర్నూలు : జూన్ 27 నుంచి 30 వరకు గుంటూరు నగరంలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ సాంస్కృతిక సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్నలు పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక సిఆర్ భవన్ నందు రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల కర్ర పత్రాలను వారు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలకులు యువతకు ఉపాధి మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించే విషయంలో ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. భారతదేశంలో యువతకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నప్పటికీ పాలకుల నిర్లక్ష్య విధానాల వల్ల యువతకు ఉపాధి లేక ఎంఏ, బిఈడిలు, బీటెక్లు, చేసిన అనేకమంది నిరుద్యోగులు ఉద్యోగాలు రాక ఆర్థిక అవసరాల కోసం తల్లిదండ్రు లపైనే ఆధారపడాల్సి రావడం ముమ్మాటికి పాలకుల నిర్లక్ష్యమేనని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో యువతలో చైతన్యం కలిగించే పోరాట బాట పట్టేందుకు సిద్ధమవుతున్నామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల 30 వేల ఉద్యోగాల భర్తీ కోసం యువతలోప్రశ్నించే తత్వాన్ని మేలుకొల్పేందుకు అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో చైతన్యవంతం చేస్తామన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ లక్ష్యంగా యువతను మోసం చేస్తున్న ప్రభుత్వాలను గద్దె దింపడమే లక్ష్యంగా ఉద్యమ కార్యచరణ రూపొందించడానికి రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు వేదిక కానున్నాయ న్నారు.జిల్లా నుండి అధిక సంఖ్యలో ఏఐవైఎఫ్ కార్యకర్తలు పాల్గొని శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు హుస్సేన్ భాష, ఖాసిం,శేషన్న, సుధాకర్ పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు సీలంభం మార్షల్ ఆర్ట్స్ అవసరం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : విద్యార్థుల ఆత్మ రక్షణకు సిలంబం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ఎంతో అవసరమని గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ వైద్యులు శంకర్ శర్మ అన్నారు.స్థానిక మునిసిపల్ హై స్కూల్ లో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ, కర్నూల్ డిస్ట్రిక్ట్ సిలంబం అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంపు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బి.శంకర్ శర్మ పాల్గొన్నారు. ఆర్టమార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వలన మానసిక ఉల్లాసంతోపాటు శరీర దృఢత్వం మెరుగుపడుతుందన్నారు. క్రీడాకారులకు ఆయన బాగ్స్ పంపిణి చేశారు. సిలంబం శిక్షకుడు బి. రాఘవేంద్ర, మహావీర్, ఠాగూర్, సాయి నాథ్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పట్టుదల, కృషి ఉండాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : పట్టుదల, కృషి ఉంటే అనుకున్న లక్ష్యాలను సులువుగా సాధిస్తామని ఐఏఎస్ కు అర్హత సాధించిన అంబికా జైన్, జాతీయ బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంకతి లక్ష్మి నారాయణ, సామాజిక వైద్యుల సంఘం ప్రధాన నాయకులు జాలవాడి శ్రీనివాసులు అన్నారు. ఆదివారం పట్టణంలోని కుర్ని కళ్యాణ మండపంలో 10 తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభను సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు రోహిణి ఇన్ ఫ్రా అవెన్యూస్(ప్రైవేట్ లిమిటెడ్)యం.డి జాతీయ బి.సి. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్ష్యులు యం.డి.గౌ.శ్రీ కొకంతి లక్ష్మీనారాయణ గారి సౌజన్యంతో ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి భవిష్యత్ కు ఇల్లు ఒక గురువు అయితే..పాఠశాల ఒక గురువు అయితే.. సమాజం ఒక గురువుగా భావించాలని వీటిని జయించినాడు ఉన్నత స్థాయిలో కూర్చుంటారన్నారు. జరిగింది. ప్రతి విద్యార్థి చదువు పూర్తి చేయాలంటే చదువుటకు బలమైన కోరిక ఉండాలని, ఏకాగ్రత, పట్టుదలతో పాటు నిరంతర కృషి ఉండాలన్నారు. నేను బాగా చదవగలను, నేను బాగా గుర్తుంచుకోగలను, నేను పరీక్షలు బాగా రాయగలను, నేను మంచి మార్కులు తెచ్చుకోగలను, నేను స్కూల్ ఫస్ట్ జిల్లా ఫస్ట్ లో ఉండాలి అనే అనుకూల మనస్తత్వం మీలో ఉంటే అనుకున్న గోల్డ్ రిచ్ కావచ్చును అని పేర్కొన్నారు.

ఎర్ర తెలుగుళ్ళు రావడంతో పత్తి పంట రైతు

విశాలాంధ్ర - గోనెగండ్ల : గోనెగండ్ల మండల పరిధిలోని గంజిహళ్లి గ్రామంలో ఎస్.సుధకర్ అనే రైతు కౌలుకి తీసుకుని సుమారు 4ఎకరాల పత్తి పంట సాగు చేశాడు పత్తి పంట ఎర్ర తెలుగుళ్ళు రావడంతో ఆ రైతు గొర్రెలకు వదిలేశాడు. సూమారు 50వేల మేరకు పెట్టుబడి పెట్టిన కూడా లాభం లేకుండా పోయింది.ఈ ఏడాది తీవ్రంగా నష్టపోయామని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. కళ్లముందు పత్తి పంట ఎర్ర తెలుగుళ్ళు రావడం తో పంట చెట్టు ఎండిపోతుంది. ఇప్పటికీ మూడు సార్లు విత్తనం వేసిన తెగుళ్ళు తో పంట ఎండిపోతుంది. నష్టపోయన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.
నష్టపోయిన రైతు సుధాకర్ : నేను భూమి 4ఎకరాలు కౌలుకి తీసుకొని పత్తి పంట సాగు చేశాను. కౌలు రైతును ఆదుకోవాలని కోరారు.

వ్యర్థ పదార్థాలతో కాల్వలు నింపే వారిపై దృష్టి పెట్టండి



విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులో ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న మురుగు కాల్వలు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో ప్రజలు నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు వెంబడి ఉన్న దుకాణాల నుండి ఇళ్ళ నుంచి మటన్ షాపుల నుంచి ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు, చెత్తను కాల్వల్లో వేస్తుండడమే ఇందుకు కారణం. పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించినా రోజుకు రోజు మళ్లీ నిండిపోతున్నాయి. పంచాయతీ అధికారులు ముందుగా ఈ ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్వల్లో వేసే వారిపైన దృష్టి సారిస్తే ఫలితం ఉంటుందని గ్రామస్థులు ఆదివారం విలేకరుల ముందు వాపోయారు. లేదంటే రోజు తొలగించిన ఫలితం శూన్యమని తెలిపారు.

నూతన సచివాలయంలో సిబ్బంది

విశాలాంధ్ర - మద్దికేర : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం దగ్గర నూతనంగా నిర్మింపజేసిన ఒకటో సచివాలయంలో సిబ్బందినీ ఆధార్ సెంటర్ ను మార్పు చేసినట్లు ప్రజలు గమనించాలని ఎంపీడీవో నరసింహమూర్తి, పంచాయతీ కార్యదర్శి శ్రీహరి, సర్పంచ్ బండారు సుహాసిని, పంచాయతీ సలహా దారుడు బండారు ఆంజనేయులు తెలియజేశారు. గతంలో ఒకటో సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యాలయం దగ్గర ఉన్నటువంటి 2వ సచివాలయంలో విధులు నిర్వహిస్తూ ఉండేవారు. ఒకటే సచివా లయంను ఎమ్మెల్యే శ్రీదేవి ప్రారంభించడంతో నేటి నుండి ఒకటో సచివాలసిబ్బంది, అందరూఅక్కడేవిధులునిర్వహిస్తారని తెలియజేశారు.

జన్మభూమి పేరుతో అనర్హులకు పథకాలు

విశాలాంధ్ర - చాగలమర్రి (నంద్యాల జిల్లా) : గత టిడిపి ప్రభుత్వ హాయంలో సంక్షేమ పథకాలన్నీ జన్మభూమి కమిటీల ఆమోదంతో అనర్హులైన టిడిపి కార్యకర్తలకు అందజేశారని, జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధదారులకు నేరుగా అందు తున్నాయని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. అయన ఆది వారం చాగలమర్రి పట్టణంలోని బుగ్గ రస్తాలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే నానికి వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి బాబులాల్,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,ఎంపిపి వీరభద్రుడు,కార్యకర్తలు,అభిమానులు గజమాలతో ఘన స్వాగతం పలికారు.ఉప సర్పంచ్ సోహెల్,వైస్ ఎంపీపీ రఫి,ఎంపీటీసీ సభ్యులు ఫయాజ్,లక్ష్మిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు జిగ్గి ఇబ్ర హీం,ఆర్ఎస్ రమణ,మార్కెట్ యార్డు డైరెక్టర్ జాబీర్,సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,వైసిపి నాయకులు వెంకట రమణ,ఆర్ఎస్ రమణ,కొండయ్య, గేట్లమాబు, ఖాధర్‌బాష,మాబుసున్న, షబ్బీర్,మన్సూర్,ఇజాజ్, అబ్దులా, శ్రీనివాస రెడ్డి,రమణారెడ్డి, తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపిడీఓమహబూబ్‌దౌలా,ఏఈలుకొండారెడ్డి,షాజహాన్,షఫివుల్లా,ఈఓసుదర్శనరావు,సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలను చైతన్యవంతం చేయడానికి కళాకారులు ముందు ఉండాలి

విశాలాంధ్ర- కర్నూల్ : బీజేపీ ప్రభుత్వాన్ని గద్దరించడానికి వివిధ కళారూపాల ద్వారా ప్రజలను చైతన్య వంతం చేయడానికి ప్రజానాట్యమండలి కళా కారులు ముందుండాలని ప్రజానాట్య మండ లి కర్నూల్ జిల్లా ఇన్చార్జి ఎస్ఎన్ రసూల్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా కార్యవర్గ సమావేశం వెంకట రాముదు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఎస్ఎన్ రసూల్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. మోడీ ప్రభుత్వము పెట్రోల్ డిజిల్ నిత్యావసర ధరలు పెంచి ప్రజలపై విపరీతమైన భారాలు మోపిందని విమర్శించారు. జిల్లా కార్యదర్శి నాగ రాజు మాట్లాడుతూ జానపద, రంగస్థల, డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 45 ఏండ్లు దాటినా కళాకారులకు పింఛన్ లు ఇవ్వాలన్నారు. రాబోయే ఎలెక్షనలలో సీపీఐ అభ్యర్థుల గెలుపు కోసం ప్రజల ను చైతన్యం చేయటానికి కళాకారులుగా సంసిద్ధం కావాలని పిలువు నిచ్చారు. సమావేశంలోఆఫీస్ బేరర్స్... ధనుంజయ,హుసేని, తిమ్మాగురుడు,బద్రి, శివ, మాణిక్యం,జీవన్ పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో సత్తా చాటిన నారాయణ

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో మరోసారి కర్నూలు నారాయణ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారని ఆ విద్యాసంస్థల కోర్ డీన్ వీ లింగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించారు. వివిధ క్యాటగిరిలో ఎస్.తరుణ్ 46 ర్యాంకు, కె.రాఘవేంద్ర రెడ్డి 98, ఒ. రోహిత్ కార్తీక్ 133, బి.భానుప్రియ 472, కె.భావేష్ 619, ఎ. అనుగ్య 711, పి. ఎస్. సూర్య తేజ 869, కె. జయరుష 937, ఎ.వినయ్ 1109, జె. పవన్ కుమార్ రెడ్డి 1519వ ర్యాంకు సాధించినట్లు ఆయన వెల్లడించారు.100 లోపు ఇద్దరు, 1000 లోపు 8 మంది, 2,000 లోపు 10 మంది, 3,000 లోపు 17 మంది, 5,000 లోపు ర్యాంకులు 32 మంది సాధించారన్నారు. కర్నూలు నారాయణ కళాశాల నుండి ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో ఎ. అనుగ్య 5759 ర్యాంకు, జె. పవన్ కుమార్ రెడ్డి 11022, కె.సుధీర్ కుమార్ 11601, బి.జి. మనోజ్ కుమార్ 11656, ఎస్. రేవంత్ కుమార్ 13330, బి. విశ్వనాథ్ 13912, కె.సాయి శ్రేష్ఠ 14017, ఎ.వి.సాయి శ్రీ సాహితీ 14091, కె.అబుబాకర్ సిద్దిక్ 15410, ఇ.హరిణి 16364, వి.సంజయ్ డావిన్ 18835, బి.రిషింధర్ సింగ్ 19588, వి.ఓబుల్ రెడ్డి 20041, వి.హరి హర మణికంఠ సాత్విక్ 20904, పి.ఎస్.సూర్యతేజ 23047వ ర్యాంకు సాధించారన్నారు.కళాశాల డీన్ విశ్వనాథ్ రెడ్డి,కె.వెంకటేశ్వర్లు ప్రిన్సిపాల్స్ వేణుగోపాల్‌రెడ్డి,సుజాత, విజయ మోహన్, జయరామి రెడ్డి,సూర్యకు మారి, సాంబశివారెడ్డి, కృష్ణ రెడ్డి, దేవేందర్, ఖైరునీసా, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎంఈఓ -1 పోస్టలను యధాతధంగా కొనసాగించాలి

విశాలాంధ్ర - కర్నూల్ వైద్యశాల : ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇప్పుడు పని చేస్తున్న ఎంఈఓ 1 పోస్టులను కొనసాగించాలని రాష్ట్ర ఫ్యాప్టో యూనియన్ నాయకులు ఆదివారం మధ్యాహ్నం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.రంగారెడ్డికి వినతిపత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి మరియు ఉన్నతాధికారులతో మే నెలలో ఉపాధ్యాయ సంఘాలతో కలసి నిర్వహించిన సమావేశంలో ఎంఈఓ 2 పోస్టులన్నీ జిల్లా పరిషత్ మేనేజ్మెంట్ వారికేనని, ప్రస్తుతం ఉన్న ఎంఈఓ 1పోస్టులను యధాతధంగా ఉంచుతూ కౌన్సిలింగ్ నిర్వహిం చాలని తెలిపారు. విద్యాశాఖ అధికారి యూనియన్ నాయకులతో మాట్లాడుతూ ఎంఈఓ 1 పోస్టులను యధాతతంగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారన్నారు.రాష్ట్ర ఫాప్టో కో చైర్మన్ ప్రకాష్ రావు, రాష్ట్ర ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు హెచ్.తిమ్మన్న,జి.హృదయ రాజు,ఉమ్మడి కర్నూలు జిల్లా ఫ్యాప్టో చైర్మన్లు,సెక్రటరీ జనరల్ ఎస్.గోకారి,జి.తిమ్మన్న, మాదవ స్వామి, ఎస్టియు జనార్ధన్,యుటిఎఫ్ సురేష్,ఎల్లప్ప ,ఏపీటీఎఫ్-257 రంగన్న ,రామచంద్ర, ఏపీటీఎఫ్- 1938 మరియానందం,ఆప్టా సేవ నాయక్ ,హెచ్ఎంఏ నారాయణ, డిటిఎఫ్ కృష్ణ, బిటిఏ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నీరు లేక వెలవెలబోయిన ఎస్ఎస్ ట్యాంక్

- ముందు చూపులేని అధికారులు ఇబ్బందుల్లో ప్రజలు
- బోరు నీరు త్రాగి రోగాలపారుతున్న ప్రజలు

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని సమ్మత గిరి రక్షిత మంచినీటి పథకం ద్వారా త్రాగునీరు అందించ డానికి అధికారులు నిర్మించారు. ఎల్ ఎల్సి కాల్వ వక్కన ఎస్ఎస్సి ట్యాంక్నిర్మించి కాలువ నీటిని మళ్లించిఫిల్టర్ బెడ్ ద్వారా నీటిని శుద్ధికరించి సమ్మత గిరి మునమానగుంది చిన్నహేట పెద్ద హేట బొమ్మ గుండనహల్లి ఎల్లార్తి కోయిల తోట గ్రామాల ప్రజలకు మంచినీటి సరఫరాను అధికారులు చేస్తున్నారు. వేసవికాలంలో ట్యాంక్ లో నీరు లేక వెలవలపోవడంతో ఆరు గ్రామాల ప్రజలకు ఫ్లోరైడ్ నీటిని అధికారులు సరఫరా చేయడం వల్ల ఓళ్ళ నొప్పి మోకాలు నొప్పి శరీర దురదుగా ఉంటుందని ప్రజలు ఆరోపించారు. గ్రామాల జనాభా పెరిగినందున ఎస్ ఎస్ ట్యాంక్ పరిమాణం ఎత్తుగా నిర్మించడమే గాక పెద్దదిగా నిర్మిస్తే ఆరు గ్రామాల ప్రజలకు ఆరోగ్యకరమైన సరిపడ నీరు తృప్తిగా లభిస్తుందని ఆయా గ్రామాల సర్పంచులు పేర్కొన్నారు. బోరు నీటిని వారానికి ఒకసారి వదులుతు న్నారని నీళ్ల కోసం పడిగాపులు కాస్తున్నామని అరకొర నీటితో మనుషులతో పాటు పశువులను త్రాగిస్తున్నామని విద్యావంత యువకులు పేర్కొన్నారు. మంచినీరు దొరకక ప్రజలు అల్లాడుతున్నారు, బోరునీటినీ ఉప్పునీటిని తీసుకువచ్చి ప్రజలుసేద తీరుతున్నారు. అధికారులు భవిష్యత్తు లో ప్రజలకు మంచినీటి అవసరాల కోసం ఎస్ఎస్ ట్యాంక్ ను ముందు చూపుతో పెద్దదిగా నిర్మించి ఉంటే వేసవికాలంలో ఎస్ఎస్సి ట్యాంక్ పూర్తిగా ఖాళీ అయ్యేది కాదని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ఎస్ఎస్ ట్యాంక్ కొత్తదిగా పెద్దదిగా భారీగా నిర్మించి సంతృప్తికరంగా మంచినీటి సరఫరా చేయాలని ఆరు గ్రామాల ప్రజలు సంబంధిత జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. దబ్ల్యూ ఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ మనోహర్ ను వివరణ కోరగా సమ్మతిరిగేరి ఎస్ఎస్సి ట్యాంక్ జనాభాకు తగ్గట్టుగా లేదని కొత్త ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని కొత్త ఎస్ఎస్సి ట్యాంకు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు . సకాలంలో ప్రజలకు మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా బోరునీటిని సరఫరా చేస్తున్నామని సమాధానం ఇచ్చారు.

కన్నుల పండువగా శ్రీశైలం తాత రథోత్సవం

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో కొలిచేవారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీశైలం తాత 12వ ఆరాధన ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉదయం తాత సమాధికి గంగపూజ, విశేష అభిషేక పూజ, మహా మంగళహారతి తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం తాత ఉత్సవ విగ్రహాన్ని రథోత్సవంలో కూర్చోబెట్టి అశేష జన సమూహం మధ్య తాత రథోత్సవాన్ని లాగారు. తాత రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. రాత్రి భజన పోటీలను నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆరాధన ఉత్సవాలకు వచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, కృష్ణమూర్తి, చిన్నయప్ప, రంగస్వామి, పూజారి రవిస్వామి, సర్పంచ్ శ్యామల, ఎంపీటీసీలు వీణారెడ్డి, లక్ష్మీదేవమ్మ, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

వివాహ కార్యక్రమంలో హాజరైన వైకుంఠం జ్యోతి

విశాలాంధ్ర - హొళగుంద : సీనియర్ టిడిపి నాయకుడు మాజీ కోఆప్షన్ సభ్యుడుషమీయుల్లా అన్న కుమారుడు అమీర్ వివాహం ఆదివారం ఘనంగా జరిగింది. వివాహ కార్యక్రమానికి ఆలూరు నియోజక వర్గం మాజీ టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం శివప్రసాద్ సతీమణి సీనియర్ టిడిపి నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త వైకుంఠం జ్యోతి హాజరై వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ప్ర ముఖ వ్యాపారవేత్త వైకుంఠం జ్యోతికి టిడిపి సీనియర్ నాయ కుడు సమియుల శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయం

విశాలాంధ్ర - హొళగుంద : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో టిడిపి

అధికారంలోకి రావడం ఖాయమని ఆలూరు నియోజకవర్గం టిడిపి మాజీ ఇంచార్జ్ వైకుంఠం ప్రసాద్ సతీమణి సీనియర్ టిడిపి నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త వైకుంఠం జ్యోతి విశ్వాసం వ్యక్తం చేశారు. హెుళగుందలో ఆదివారం విజయ దుర్గ పెట్రోల్ బంక్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రముఖ వ్యాపారవేత్త సీనియర్ టిడిపి నాయకులు వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ జాతీయ టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టో ప్రజలకు యువకులకు మహిళలకు అందరికీ ఎంతో అనుకూలంగా ఉన్నదని అందుకోసం వచ్చే ఎన్నికల్లో టిడిపికి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువ గలం పాదయాత్ర విజయవంతమైందని పాదయాత్ర వల్ల టిడిపి కార్యకర్తలు నాయకులు రెట్టింపు ఉత్సాహంపెరిగిందని అన్నారు. మళ్ళీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడం సత్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు కొనసాగితే రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజలు రైతులు మహిళలు విద్యార్థులు అందరి సమస్యలు తీరుతాయని పేర్కొన్నారు. సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడానికి ప్రజల సంపూర్ణమద్దతు ఉన్నదని అన్నారు. విలేకరుల సమావేశంలో సీనియర్ టిడిపి నాయకులు ఈ గోవింద గౌడ్, ఎర్రి స్వామి, వెంకటేష్ ,సూరన్న, నాగప్ప, మల్లయ్య , రెహమాన్ , మల్లికార్జున , హనుమంతు ,గిరి, గోవిందు, తిమ్మారెడ్డి, వైకుంఠం యువ సైన్యం నాయకులు పాల్గొన్నారు.

25న ఫ్యాప్టో జిల్లా సదస్సు

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : విద్యా, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 25 న ఉమ్మడి కర్నూలు జిల్లా కేంద్రంలో జరిగే ఫ్యాప్టో జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి ఉపాధ్యాయ సంఘం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని యూనియన్ నాయకులు ఈ కార్యక్రమంలో ఎస్ గోకారి ,మాధవ స్వామి, జీ తిమ్మప్పలు పాల్గొన్నారు.

ఇంటి స్థలాల కోసం సంతకాల సేకరణ

విశాలాంధ్ర - కర్నూలు : ఇంటి స్థలాల కోసం సీపీఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టింది. ఆదివారం స్థానిక రాజీవ్ గృహకల్ప నందు సిపిఐ నగర నేతలు ఇండ్లు లేని నిరుపేదలతో సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని లబ్ధిదారులకు టీడ్కో, ఇందిరమ్మ గృహాలు లేదా సెంటున్నర ఇంటి స్థలం ఇచ్చే దాకా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పేదల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందన్నారు. ఇందుకోసం కర్నూలు నగరంలోని లబ్ధిదారులందరినీ సమీకరించి జూలై నెల 10వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపడతామన్నారు. అప్పటికే అధికారులు స్పందించకుంటే టీడ్కో గృహాలు ఇందిరమ్మ గృహాలను లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శి బి శ్రీనివాసరావు, రాజీవ్ గృహకల్ప శాఖ కార్యదర్శి రామాంజనేయులు, నగర కార్యవర్గ సభ్యులు అన్వర్ భాష, నాయకులు కృష్ణ, మౌలాలి, సయ్యద్ పాల్గొన్నారు.

జెఈఈ అడ్వాన్స్ ఫలితాలలో శ్రీ చైతన్య విజయభేరి

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : జెఈఈ అడ్వాన్స్ ఫలితాలలో కర్నూలు శ్రీ చైతన్య విద్యార్థులు ఆలిండియా స్థాయిలో మంచి ర్యాంకులు సాధించి విజయభేరీ మోగించారని ఆ విద్యాసంస్థల ఎ.జి.ఎమ్ మురలీకృష్ణ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఆయన అభినందించారు. జె. అక్షయ రావ్ ఆలిండియా స్థాయిలో 2887వ ర్యాంకు, బి.జయసాయి 7273, పి.మనస్విని 8094, సాధించార న్నారు. దేశంలో ఇంజనీరింగ్లో ప్రతిష్టాత్మకమైన ఎన్ఐటి, ఐ.ఐ.ఐ.టి, జిఎఫ్టిఐ. లాంటి విద్యాసంస్థలలో చాలా మంది విద్యార్థులు ఎంపిక అయ్యే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నీట్ ఫలితాలలో కూడా మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులు దేశంలోని వివిధ మెడికల్ కాలేజీలలో చేరడానికి అర్హత సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ సరళ, డీన్ బాలాజీలు పాల్గొన్నారు.

20న మహధర్నాను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - వెల్దుర్తి : జూన్ 20 చలో విజయవాడ మహాధర్నని విజయవంతం చేయాలని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం నందు ఏఐటీయూసీ అనుబంధమైన భవన నిర్మాణ కార్మికులు కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కి విడుదలచేసిన సుమారు 400 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు విడుదల చేయడం లేదు అందువలన జూన్ 20 రాష్ట్రవ్యాప్తంగా విజయవాడలో మహా ధర్నా చేయాలని నిర్ణయించాయి. కరోనాకాలం నుండి నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగి పోవడం వలన సామాన్యు డికి గృహంకట్టుకోవడం పెనుబారంగా మారింది. అందువలన భవన నిర్మాణ కార్మికులైన ప్రతి కార్మికునికి పని లేక జీవన ఉపాధి కోల్పోయి జీవించడం చాలా కష్టంగా మారి అయింది. అందువలన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ బోర్డు నిధులు అర్హులైన ప్రతి కార్మికునికి అందే విధంగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనియెడల పోరాటానికి సిద్ధంగా ఉండాలని కార్మికుల కి కోరడమైనది భవన నిర్మాణ కార్మికుడు జిల్లా అధ్యక్షుడు జి.నాగమద్దయ్య మండల కార్యదర్శి చిన్నమాదు, మండల అధ్యక్షుడు బి.ఆంజనేయులు, ఏఐటీ యూసీ మండలాధ్యక్షుడు మాధవస్వామి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏఐటీయూసీ సీనియర్ నాయకులు యేసయ్య,హరిప్రసాద్,చంద్రశేఖర, అప్పబ్రహ్మామౌలాలి, చందు, పామయ్య,వెంకటేష్,మొదలగువారు పాల్గొన్నారు.

ఏఐటియుసి ఆదోని పట్టణ కార్యదర్శిగా బి.వెంకన్న

విశాలాంధ్ర - ఆదోని : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) అనుబంధ కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆదోని పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని రెవిన్యూ భవన్లో జరిగిన ఆదోని ఏఐటీయూసి పట్టణ జనరల్ బాడీ సమావేశం ఓబీ నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప, జిల్లా అధ్యక్షులు కె అజయ్ బాబు, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి గిడ్డయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో పట్టణ ప్రధాన కార్యదర్శిగా వెంకన్న, అధ్యక్షులుగా వైటి భీమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంకన్న గత 30ఏలుగా ఏఐటీయూసీ లో చురుకుగా పాల్గొని కార్మికుల సమస్యలపై నిరంతరం తనవం తుగా ఉద్యమాలో పాల్గొంటూ, ఏఐటియుసి ఆదోని నియోజకవర్గం కార్యనిర్వాహక అధ్యక్షులుగా అనేక సేవలందించారనీ, ఆయన పోరాటాలను గుర్తించి జరిగిన పట్టణ జనరల్ బాడీ సమావేశంలో జిల్లా నాయకత్వం వెంకన్నను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం పట్ల కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.